క్లుప్తంగా

ధ్యానంతో ఆత్మానందం



గుడ్లవల్లేరు: ధ్యానంతో ఆత్మానందం పొంద వచ్చని లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వై.పి.సి. ప్రసాద్ అన్నారు. గుడ్లవల్లేరు ఆత్మ విద్య పిరమిడ్ ధ్యాన మందిరం 4వ పిరమిడ్ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బ్రహ్మర్షి జక్కా రాఘవరావు ధ్యాన ప్రియులకు ఉపదేశం చేశారు. గుంటూరు ధ్యాన రత్న లక్ష్మణరావు, కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ రాజకుమారి, పిరమిడ్ నిర్మాణ కర్త ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుడివాడ టౌన్: ఏపీ ట్రాన్స్‌కో నున్న-గుడివాడ 220 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్ల ఆధునికీకరణ, సాంకేతిక మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఎలక్ట్రికల్ ఈఈ ఎస్. కోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల మూడు నుంచి 30వ తేదీ వరకు గుడివాడ, పామర్రు, మచిలీపట్నం, అవనిగడ్డ, చిగురుకోట ఉపకేంద్రాల పరిధిలో ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

శ్రీ నాట్య గణపతిగా స్వామి దర్శనం



గుడివాడ టౌన్: స్థానిక మెయిన్ రోడ్‌లో వేంచేసియున్న విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని స్వామి వారిని మంగళవారం నాట్య గణపతిగా అలంకరించి దర్శనానికి ఉంచారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నట్లు ఆలయ ఈఓ వై. శ్రీనివాసరావు తెలిపారు.

సుబ్బారాయుడికి అభిషేకాలు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామికి మంగళవారం ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు చేశారు. ఈ అభిషేకాలు చేయించుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి అనేక మంది భక్తులు ఆలయానికి చేరుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా నిత్యాన్నదాన ప్రసాదానికి సంబంధించి అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆలయ ఈఓ ఆర్.గంగాశ్రీదేవి, సిబ్బంది పర్యవేక్షించారు.

వరి పొలాల్లో ఆకునల్లిని గుర్తించిన అధికారులు



మండవల్లి: మండలంలోని గన్నవరం వరి పొలాల్లో ఆకునల్లి ఆశించినట్లు మంగళవారం అధికారులు గుర్తించారు. మండల వ్యవసాయాధికారి జి.శ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకుడు రవీంద్ర ఆధ్వర్యంలో గన్నవరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఏరువాక ప్రధాన శాస్త్రవేత్త కె.ఫణికుమార్, అధికారులు వరి పొలాలను పరిశీలించారు. ఆకునల్లి నివారణకు లీటరు నీటికి గంధకం మూడు గ్రాములు, లేదా ప్రొఫినోఫాస్ రెండు మిల్లీ లీటర్లు లేదా డైకోఫాల్ ఐదు మిల్లీ లీటర్లు కలిపి పిచికారీ చేసుకుని నివారించుకోవాలన్నారు. పశువైద్య సహాయకుడు షణ్ముఖం, గ్రామ మత్స్యశాఖ సహాయకురాలు భవాని పాల్గొన్నారు.



చినముత్తేవిలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్



మామిడికోళ్లలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన దివ్యాంగుల విభాగ రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్



పామర్రులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



నందివాడలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చిగురుకోటలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, నాయకులు

పేదల కళ్లల్లో వెలుగులు నింపిన వైఎస్సార్

అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల కళ్లల్లో వెలుగులు నింపిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి. అదేవిధంగా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తోడ్పాటునందించి వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లాలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో ఆయన విగ్రహాలకు ఆయన అభిమానులు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

వాడవాడలా మహానేతకు ఘన నివాళులు

కూచిపూడి(మొవ్వ): పేదల కోసం ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్ తదితర అద్భుతమైన సంక్షేమ పథకాలను రూపకల్పన చేసిన మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని పామర్రు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. మొవ్వ మండలంలో కూచిపూడి, మొవ్వ, కాజ, కోసూరు, చినముత్తేవి తదితర గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. కూచిపూడి-పెదపూడి ప్రధాన కూడలిలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి అనిల్‌కుమార్ నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, మండలాధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, నాయకులు అమర బాలేశ్వరరావు, రాంబాబు, సుబ్రమణ్యం, శ్రీకాంత్, డొక్కు కృష్ణ పాల్గొన్నారు.

నందివాడలో..

నందివాడ: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి మంగళవారం పాలాభిషేకం చేసి, నివాళులర్పించారు. అనంతరం సేవా కార్యక్రమాలు చేపట్టారు. నందివాడ బ్యాంక్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, కృష్ణా జిల్లా జనరల్ సెక్రెటరీ కందుల నాగరాజు, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రెటరీ దేశిరెడ్డి రామ్మోహన్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కొండపల్లి రంగారెడ్డి, సర్పంచ్ సరేళ్ల రత్నకుమారి, వైస్ ప్రెసిడెంట్ రాజుల పార్టీ చంద్రశేఖర్, గుడివాడ నియోజకవర్గ బూత్ కన్వీనర్ బట్టిపాటి శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సరేళ్ల నాగేశ్వరరావు, ఇలపర్రు పంచాయతీ పార్టీ అధ్యక్షుడు చింతాడి నాగూర్, పాత రామాపురం ప్రెసిడెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

మామిడికోళ్లలో..

గుడ్లవల్లేరు: మండలంలోని మామిడికోళ్లలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగ రాష్ట్ర అధ్యక్షుడు బందెల కిరణ్ రాజ్ మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల గుండెల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.

పేదల గుండెల్లో చెరగని ముద్ర

చినముత్తేవి(మొవ్వ): దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అద్భుతమైన సంక్షేమ పథకాలను అమలు చేసి నేటికీ పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. మొవ్వ మండలం చినముత్తేవిలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యారా సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాడి కోసం-పౌష్టికాహారం కార్యక్రమంలో రాష్ట్ర అధికారి ప్రతినిధి నాగార్జున యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. ఒక్కొక్క రైతుకి రూ.425 విలువ చేసే తెలగపిండి, కాల్షియం డబ్బాలను 150 మంది రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జున యాదవ్ మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నిలిచిపోయారన్నారు. అదేవిధంగా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం కృషి చేశారన్నారు. అయితే యూరియా, ఎరువుల కొరతతోపాటు రైతాంగాన్ని నట్టేట ముంచి రైతు ద్రోహిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోయారన్నారు. తొలుత మండల పరిధిలోని నాయకులకు, గ్రామంలోని ప్రజలకు వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, పార్టీ మండలాధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, నాయకులు శ్రీనివాసరెడ్డి, మోహనరావు, రాంబాబు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో..

పామర్రు(మొవ్వ): పామర్రు మండలంలోని పలుచోట్ల వైఎస్సార్ వర్ధంతిని వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్‌కుమార్ స్థానిక వైఎస్సార్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ కార్యాయలంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు తాడిశెట్టి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ దేవిరెడ్డి బాలవెంకటేశ్వరరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ రత్నకుమారి, నాయకులు మర్రెడ్డి అంజిరెడ్డి, నత్త రవి, బుల్లిబాబు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



కూచిపూడి-పెదపూడి సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కైలే అనిల్‌కుమార్



కలిదిండి మండలం ఆరుతెగళపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డీఎన్నార్

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: మండలంలోని బొమ్మినంపాడు, అల్లూరు, చిగురుకోట గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాల వద్ద ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు పోతుబోయిన సూర్యచంద్రరావు, పేరం ధర్మ, కృష్ణ కిషోర్, పరసా ఆదినారాయణ, బత్తుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నిమ్మగడ్డ భిక్షాలు ఆధ్వర్యంలో ముదినేపల్లిలో బస్టాండ్ వద్ద వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు బేతపూడి వెంకటరమణ, ప్రసాద్, పుణ్యేశ్వరరావు, పుట్టి నరసింహారావు, అప్పారావు, ఆంజనేయులు, సామియేలు, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు. వడాలి, చేవూరుపాలెం, కొత్తపల్లి, విరావిగుంట, కొరగుంటపాలెం తదితర గ్రామాల్లో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాల వద్ద మహానేత వర్ధంతి నిర్వహించారు.

మండవల్లిలో..

మండవల్లి: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మండవల్లి సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహం వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. నాయకులు చేబోయిన వీర్రాజు, గుమ్మడి వెంకటేశ్వరరావు, బొమ్మనబోయిన గోకర్ణయాదవ్, మెండా సురేష్ బాబు, గుడివాడ బాబి, ఏసోబురాజు, చంటి తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: స్థానిక వైఎస్సార్ బ్రిడ్జిపై వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి ఆధ్వర్యంలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. భారీ వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వడ్లమన్నాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల మహిళా అధ్యక్షురాలు పడమటి సుజాత, ఎంపీపీ కొడాలి సురేష్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు నాగు, పార్టీ మండల యువజన అధ్యక్షుడు గుదే రవి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు శేషం గోపి, నాయకులు రామ్మోహన్, నక్కా శ్రీను, రాజు, ప్రసాద్, అశోక్, మురళి, ప్రవీణ్, వెంకటేశ్వరరావు, తోట సుబ్బయ్య, ఎంపీటీసీ దిలీప్, గోపాలకృష్ణ, కొండలమ్మ ఆలయ మాజీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని స్థానిక రాజేంద్రనగర్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు మండలి హనుమంతరావు, దుక్కిపాటి శశిభూషణ్, పాలేటి చంటి, మట్టా జాన్ విక్టర్, షేక్ బాజీ, లోయ రాజేష్, అల్లం రామ్మోహన్, మెండా కిరణ్, కె. ఆంజనేయప్రసాద్, మాదాసు వెంకట లక్ష్మి, హారిక, రమీజా, మూడెడ్ల ఉమ తదితరులు పాల్గొన్నారు.

35వ వార్డులో..

స్థానిక 35వ వార్డులో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణ రెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఏలేటి విలియం జోషి, మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ సయ్యద్, నీలాకాంత్, రూరల్ జెడ్పీటీసీ సభ్యుడు జి. రామకృష్ణ, అగస్టీన్, శేఖర్, నాని తదితరులు పాల్గొన్నారు.

పెదపారుపూడిలో..

పెదపారుపూడి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా పెదపారుపూడి సెంటర్‌లో ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్‌కుమార్ మంగళవారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆల రమేష్‌బాబు, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష, నాయకులు తుమ్మల కోటేశ్వరరావు, జాజల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కలిదిండిలో..

కలిదిండి(కైకలూరు): మహానేత వైఎస్సార్‌కు మరణం లేదని, ఆయన ప్రజల గుండెల్లో జీవించే ఉంటారని, వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. కలిదిండి మండలం ఆరుతెగళపాడులో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మంగళవారం నివాళులర్పించారు. ఏలూరు జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తోకల జగన్మోహనరావు, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షుడు పాము రవికుమార్, నియోజకవర్గ సోషల్ మీడియా విభాగ అధ్యక్షుడు మండా నవీన్, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మండవల్లిలో మహానేత విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



గుడివాడ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మహానేతకు నాయకుల నివాళులు



గుడివాడ 35వ వార్డులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



పెదపారుపూడి సెంటర్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పేదల పక్షపాతి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి

కైకలూరు: పేదల పక్షపాతిగా మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఇప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పేర్కొన్నారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని కైకలూరు సంత మార్కెట్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి గజమాలతో మంగళవారం నివాళి అర్పించారు. డీఎన్నార్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు వైఎస్ రాజశేఖరరెడ్డి వినూత్న పథకాలు ప్రవేశపెట్టారన్నారు. వైఎస్సార్ సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి బీవీ రావు నాయకులు గుమ్మడి వెంకటేశ్వరరావు, మోట్రూ అర్జునరావు, షేక్ రఫీ, తిరుమాని రమేష్ వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలను కొనియాడారు. అనంతరం పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర రైతు విభాగ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీలు సయ్యపురాజు గుర్రాజు, ఐనాల బ్రహ్మాజీరావు, రాష్ట్ర బీసీ సెల్ సెక్రటరీ బలే నాగరాజు, ఏలూరు జిల్లా మేధావుల ఫోరం అధ్యక్షుడు దుగ్గిరాల నాగు, జిల్లా ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్ల విభాగ అధ్యక్షుడు వేణుగోపాలరావు, కైకలూరు, మండవల్లి మండల పార్టీ అధ్యక్షులు సింగంశెట్టి రాము, బేతపూడి ఏసుబురాజు, నాయకులు జయమంగళ కాసులు, బేబీ, రవి, రామారావు, మహేష్, రజనీకాంత్, ఏసుబాబు, నవీన్, అంజి, నాగు, కిరణ్, సతీష్, అనిల్, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



కైకలూరు సంత మార్కెట్ వద్ద అల్పాహారం అందిస్తున్న డీఎన్నార్, నాయకులు

ప్రజా సమస్యలపై సమన్వయంతో పోరాడండి

వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు డీఎన్నార్

కైకలూరు: పార్టీ పదవులు పొందిన నియోజకవర్గంలో పలు విభాగాల నాయకులు సమన్వయంతో ప్రజా సమస్యలపై పోరాడాలని వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఇటీవల నియమితులైన నియోజకవర్గ విభాగ అధ్యక్షులతో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.

డీఎన్నార్ మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి 6వ తేదీ వరకు రైతాంగ సమస్యలపై పార్టీ పిలుపు ఇచ్చిన నిరసన కార్యక్రమాలను దిగ్విజయం చేయాలన్నారు. మండల స్థాయి నాయకులతో మాట్లాడి ఈ నెల 6న ఏలూరులో ర్యాలీగా వెళ్లి ఆర్డీఓకు వినతిపత్రం అందించడానికి రైతులను సమాయత్తం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు ముంద్రు చార్లెస్, మహిళా విభాగ అధ్యక్షురాలు దున్నా బేబీ, రైతు విభాగ అధ్యక్షుడు కొల్లాటి సత్యనారాయణ, బీసీ విభాగ అధ్యక్షుడు పరింకాయల వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ విభాగ అధ్యక్షుడు ఉచ్చుల చిన్నరాజు, మైనారిటీ సెల్ విభాగ అధ్యక్షుడు కలిదిండి రెహమాన్, పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షుడు గుడివాడ రాజ సత్య ప్రసాద్, వలంటీర్ విభాగ అధ్యక్షుడు రేగిశెట్టి రాము, చేనేత విభాగ అధ్యక్షుడు తుమ్మలచెర్ల ఏసు, అంగన్‌వాడీ విభాగ అధ్యక్షురాలు కురేళ్ల మరియమ్మ, సోషల్ మీడియా విభాగ అధ్యక్షుడు మండా నవీన్, ఐటీ విభాగ అధ్యక్షుడు బొద్దుల శ్యాంబాబు, దివ్యాంగుల విభాగ అధ్యక్షుడు గోసాల రాజేష్, మేధావుల విభాగ అధ్యక్షుడు పండు ఆనంద రవిరాజు, బూత్ కమిటీ విభాగ అధ్యక్షుడు దొంతు యజ్ఞనారాయణ, ప్రచార విభాగ అధ్యక్షుడు పాము రవికుమార్ పాల్గొన్నారు.



నియోజకవర్గ వివిధ విభాగాల వైఎస్సార్ సీపీ అధ్యక్షులతో డీఎన్నార్

విద్యార్థినికి అవార్డు



గుడివాడ టౌన్: అరుణాచలేశ్వరునికి నృత్య నీరాజనం సందర్భంగా తమిళనాడులోని అరుణాచలం దేవస్థానంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో తమ విద్యార్థికి నాట్య మయూరి అవార్డు 2025 దక్కినట్లు విద్యావికాస్ స్కూల్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు మంగళవారం తెలిపారు. ఈనెల ఒకటో తేదీన అరుణాచలంలో జరిగిన ప్రదర్శనలో తమ విద్యార్థిని ఎస్. గోపిక అన్నపూర్ణ ప్రదర్శన ఇచ్చి అవార్డు కైవసం చేసుకుందన్నారు. మంగళవారం పాఠశాల యాజమాన్యం అన్నపూర్ణను అభినందించారు. విద్యావికాస్ హెచ్ఎం నాగేశ్వరరావు పాల్గొన్నారు.



యూరియా కోసం పెదపారుపూడి పీఏసీఎస్ వద్ద బారులు తీరిన రైతులు

యూరియా కోసం రైతుల కష్టాలు

పెదపారుపూడి: మండలంలోని రైతులు యూరియా కోసం అష్ట కష్టాలు పడుతున్నారు. మండలంలోని నాలుగు పీఏసీఎస్‌లకు మంగళవారం యూరియా వచ్చిందని రైతులకు తెలియటంతో ఒకేసారి ఆయా సెంటర్లకు వచ్చిబారులు తీరారు. దీంతో పెదపారుపూడి, వానపాముల, వెంట్రప్రగడ పీఏసీఎస్‌ల వద్ద పోలీసుల సమక్షంలో రైతుల వద్ద పట్టాదారుపుస్తకాల జెరాక్స్ కాపీలు తీసుకుని టోకెన్లు ఇచ్చారు. బుధవారం యూరియా అందజేస్తామని వ్యవసాయాధికారులు తెలిపారు.

ఉపాధి పనుల్లో అవకతవకలపై విచారణ చేపట్టాలి

ముదినేపల్లి రూరల్: మండలంలోని విరావిగుంట పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకంలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మహిళ ఐదు సంవత్సరాల నుంచి గ్రామంలోని కూలీలతో పాటు గ్రామంలో లేని వారికి వేతనం ఇప్పిస్తున్నట్లు వినతిపత్రంలో ఆరోపించారు. పనుల్లో పాల్గొనకపోయినా ఇతర గ్రామాల్లో నివాసముంటున్న వారి పేరున వేతనాలు ఇప్పించినట్లు వివరాలతో సహా వినతిపత్రంలో పేర్కొన్నారు. వివరాలు పరిశీలించి అవినీతి ఆరోపణలపై విచారణ చేసి ఫీల్డ్ అసిస్టెంట్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న విరావిగుంట గ్రామస్తులు

నిమ్మకూరులో హరికృష్ణ జయంతి



హరికృష్ణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నందమూరి సుహాసిని, రామకృష్ణ

నిమ్మకూరు(మొవ్వ): సినీ నటుడు నందమూరి హరికృష్ణ జయంతిని ఆయన జన్మస్థలమైన పామర్రు మండలం నిమ్మకూరులో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి సుహాసిని, నందమూరి రామకృష్ణ, ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావు, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తదితరులు హరికృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తొలుత గ్రామంలోని ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.